మువ్వన్నెల రెపరెపలు


ఎస్సార్కే స్కూల్లో..


విశ్వసాయిలో..


నారాయణలో..


42వ డివిజన్లో..

నెల్లూరు సిటీ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

• నగరంలోని పోలీస్, ఎస్పీ క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆవిష్కరించారు.

• నగరంలోని ఆర్టీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి శేషయ్య, డిపో మేనేజర్లు శివకేశవ్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

• మద్రాస్ బస్టాండ్ సమీపంలోని జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను డీఆర్ బాలాంజనేయులు ఎగురవేశారు.

నెల్లూరు(బారకాసు): నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను మేయర్ స్రవంతి ఎగురవేశారు. అనంతరం కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురికి ప్రశంసపత్రాలను అందజేశారు.

• చింతారెడ్డిపాళెంలోని నారాయణ వైద్య కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, దంత వైద్య కళాశాల అకడమిక్ డీన్ శివకుమార్, కో ఆర్డినేటర్ సునీల, హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ హరీష్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్‌కాంత్, వైద్యులు నరసింహారెడ్డి, రామకృష్ణ, హాస్పిటల్ ఏజీఎం శేఖర్‌రెడ్డి, ఏఓ సందేష్ పాల్గొన్నారు.

• 21వ డివిజన్లోని సచివాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మొయిళ్ల సురేష్‌రెడ్డి, పెంచలనరసారెడ్డి, సుబ్బారావు, మాల్యాద్రి, వెంకటరత్నం, శేఖర్, సాయి, రియాజ్, బుజ్జన్న, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను డీఎంహెచ్ఓ పెంచలయ్య ఎగురవేశారు. అనంతరం విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన వైద్యాధికారులు, సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. డీఐఓ సెలీనాకుమారి, డీఎల్ఏటీఓ అధికారి అమరేంద్రనాథ్‌రెడ్డి, పరిపాలనాధికారి రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

• నగరంలోని ఏసీఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ప్రిన్సిపల్ జమున ఎగురవేశారు. కళాశాల ఏడీ సునీతా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

• ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

• నిప్పో సెంటర్ సమీపంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని డీఎఫ్ఓ చంద్రశేఖర్ ఎగురవేశారు.

• పొదలకూరు రోడ్డులోని సామాజిక అటవీ శాఖ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎఫ్ఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

• సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను పీడీ రవీంద్ర ఎగురవేశారు.

• దర్గామిట్టలోని ఆర్ అండ్ బీ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్, రైల్వేఫీడర్స్ రోడ్డులోని ఆర్ అండ్ బీ నెల్లూరు డివిజన్ కార్యాలయాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఎస్ఈ గంగాధరం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): 42వ డివిజన్లోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్లో జాతీయ జెండాను కార్పొరేటర్ కరిముల్లా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. డివిజన్లోని శానిటరీ కార్మికులను సత్కరించి పారితోషికాన్ని అందజేశారు. ప్రిన్సిపల్ అశోక్, శానిటేషన్ సెక్రటరీ ప్రవల్లిక, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): గాంధీబొమ్మ సమీపంలోని డీసీసీబీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఎగురవేశారు. సీఈఓ శంకర్‌బాబు, డైరెక్టర్లు కంతర్ అలీ, రాజేష్, నాబార్డు డీడీఎం రవిసింగ్, బ్యాంక్ జీఎం సరిత, డీజీఎంలు ఉషారాణి, నాగేంద్రకుమారి, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని డీసీఎమ్మెస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని చైర్మన్ వీరి చలపతిరావు ఎగురవేశారు. బిజినెస్ మేనేజర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

• ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలోని కో ఆపరేటివ్ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఓ సుధాభారతి పాల్గొన్నారు.

• ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి, శేషారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాధయ్య, ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ నేతలు వెంకట్రావ్, ఫయాజ్, లతారెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాజా పాల్గొన్నారు.

• నగరంలోని విద్యుత్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎస్ఈ వెంకటసుబ్బయ్య ఎగురవేశారు. సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ప్రభాకర్‌రావు, నాగేశ్వరరావు, లివింగ్‌స్టన్, తదితరులకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సోమశేఖర్‌రెడ్డి, బాలచంద్ర, శ్రీధర్, జగదీష్, బెనర్జీ, విజిలెన్స్ సీఐ శ్రీనివాసరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత పాల్గొన్నారు.

నెల్లూరు(పొగతోట): నగరంలోని డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ సాంబశివారెడ్డి, డ్వామా కార్యాలయంలో పీడీ వెంకట్రావ్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో డీపీఓ సుస్మితారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


పోలీస్ కార్యాలయంలో..


కార్పొరేషన్ కార్యాలయంలో..

• ఎన్జీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచలరావు, తదితరులు పాల్గొన్నారు.

• రిటైర్డ్ ఎంప్లాయీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యం నరసింహులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పెంచలరెడ్డి, విశ్రాంత తహసీల్దార్లు పుల్లయ్య, సుధాకర్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (దర్గామిట్ట): నగరంలోని జగనన్న భవన్‌లో జాతీయ పతాకాన్ని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎగురవేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు దార్ల వెంకటేశ్వర్లు, వడ్లమూడి చంద్ర, రాజగోపాల్, రాజేష్, రవి, కార్తీక్ పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): దేవదాయ శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని దేవదాయ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు ఎగురవేశారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జాతీయ పతాకాన్ని నుడా చైర్మన్, దేవస్థాన పాలకమండలి గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ఎగురవేశారు. అనంతరం త్రివర్ణ పతాకాలతో ప్రదర్శనను చేపట్టారు.

• నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థాన ప్రాంగణంలో గల పవిత్ర పినాకినీ తీరాన నిర్వహించిన కార్యక్రమంలో ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి, పేరంటాలమ్మ దేవస్థాన ఈఓ ఉషా, తదితరులు పాల్గొన్నారు.

• పడారుపల్లి దివ్యాంగుల కాలనీలోని పీసీ రెడ్డి సమాజ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి, కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ కార్పొరేటర్ పుల్లారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మస్తాన్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, దొడ్ల ప్రమీలమ్మ, కుసుమకుమారి, సేనమ్మ, మల్లికార్జునరెడ్డి, పెంచలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

• రాయాజీవీధిలోని గూటెన్‌బర్గ్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎగురవేశారు.

• ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, సమీవుల్లా, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

• ఆటోనగర్‌లోని ఇందిరమ్మ కాలనీలో గల జక్కా వెంకయ్య మెమోరియల్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు ఆటోమొబైల్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కొట్టే రామ్మూర్తి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, రమేష్, కోశాధికారి బాదం హరి అసోసియేషన్ సభ్యులు సురేష్, కోన సుబ్బారావు, అబ్దుల్ కరీమ్, కిషోర్, శంకర్, హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవులు పాల్గొన్నారు.

• దర్గామిట్టలోని సాల్వేషన్ ఆర్మీ క్రైస్తవ ప్రార్థన మందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డివిజనల్ కమాండర్ మేజర్ లూథర్ శామ్యూల్, డీడీడబ్ల్యూఎం సాత్వికం, దైవ సందేశకులు విజయ్‌కుమార్, ధనలక్ష్మి, మధుసూదన్‌రావు, రాజకుమారి పాల్గొన్నారు.

• భక్తవత్సలనగర్‌లోని జిల్లా పింఛనర్ల సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం ఎగురవేశారు. అనంతరం పింఛనర్ల సంఘ వ్యవస్థాపకుడు రామానుజాచార్యులు విగ్రహానికి నివాళులర్పించారు. స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గౌస్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్వీవీఎస్ మూర్తి, ఉపాధ్యక్షులు ఖాసిం, గోపాల్, సంయుక్త కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): బీవీనగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ లలితా శివజ్యోతి, వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారి సుధాకర్‌రాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నెల్లూరు రూరల్: సజ్జాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ కొండయ్య పాల్గొన్నారు.

• పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ సుధాకర్‌రెడ్డి దంపతులను సత్కరించారు. ఎస్తేరురాణి, చెంచయ్య, ఖాజామస్తాన్, రాజగోపాల్, ప్రసాద్, హర్షవర్ధిని, తదితరులు పాల్గొన్నారు.

• శ్రామికనగర్‌లోని ఎస్వీఎస్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటేశ్వర్లురెడ్డి, ఆయుర్వేద వైద్యుడు శ్యామ్‌ధన్, మైండ్‌గేమ్ హీరో శ్రీరామ్, జాన్ మోజెస్, స్కూల్ ఇన్‌చార్జి గౌరి పాల్గొన్నారు.

నెల్లూరు(మినీబైపాస్): నగరంలోని చేనేత కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఉప సంచాలకుడు ఆనంద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ రాధాయ్య, నందం అశ్వత్థామ, బాలాజీ, రామనాథం రాజశేఖర్, లక్ష్మీనారాయణ, వెంకటరమణయ్య, దోనెపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

• నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్‌యాదవ్, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, మిడతల రమేష్, గడ్డం విజయ్‌కుమార్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని జిల్లా సైన్స్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

• మినీబైపాస్‌లోని జీవీఆర్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆరెస్సెస్ ప్రాంత సంఘ్‌చాలక్ నాగారెడ్డి హరికుమార్‌రెడ్డి, న్యూరో సర్జన్ కృష్ణమోహన్, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, భరత్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ షామిలి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

• కొండాయపాళెంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ సుప్రియ, స్థానిక నేత సురేష్, ఉపాధ్యాయులు హరీష్, రాశి పాల్గొన్నారు.

• సంతపేటలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

• డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఐఓ, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

• డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిరి, వైస్ ప్రిన్సిపల్ రమణరావు, ఏఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

• హరనాథపురంలోని జెనెక్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంగళ్‌రెడ్డి, కొండల్‌రావు, పీజీ, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ తేజ, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

• విశ్వసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్, చైర్‌పర్సన్ రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని ఓవెల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ సీఈఓ ప్రమీల వేణు, ప్రధానోపాధ్యాయులు రఫీ, మీనాక్షి, ఏజీఎం హర్ష, జీఎం మహదేవ్ పాల్గొన్నారు.

• విశ్వసాయి – ఎస్సార్కే స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. స్కూల్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ కృష్ణమోహన్, ప్రిన్సిపల్ రఘురామ్ పాల్గొన్నారు.

• నారాయణ స్కూల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఏజీఎం రమణారెడ్డి, డీన్ నరేంద్రరెడ్డి, ప్రిన్సిపల్స్ వెంగళరావు, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని మేధా స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని ఏఎమ్మెస్ ఐక్రా స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సాహెబ్‌పీర్, కరస్పాండెంట్ ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

• మౌంట్ లిట్రా కిడ్జీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ దినేష్, రూపశ్రీ పాల్గొన్నారు.

• కాకుపల్లిలోని సాజ్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

• నవాబుపేటలోని ఐబీఎస్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జగదీష్ పాల్గొన్నారు.

• నగరంలోని శ్రీనికేతన్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు.


విద్యుత్ భవన్‌లో..


జగనన్న భవన్‌లో..


వ్యవసాయ శాఖ కార్యాలయంలో..


ఎస్వీఎస్ స్కూల్లో..


జెనెక్స్‌లో..


క్లుప్తంగా

పారిశుధ్య సిబ్బందికి సన్మానం



ముత్తుకూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముత్తుకూరు పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సిబ్బందిని మంగళవారం ఘనంగా సన్మానించారు. నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఉపసర్పంచ్ అనితారెడ్డి, కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు కె.లక్ష్మణరెడ్డి తదితరులు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.

పేద విద్యార్థులకు చేయూత



కోవూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు తనవంతు చేయూతనందిస్తానని కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి తెలిపారు. కోవూరు కేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన పి.సమీర, టి.వెంకటేష్, కె.సూర్యకు రూ.10 వేల వంతున నగదు అందజేశారు. ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీటీసీలు సుప్రజ పాల్గొన్నారు.

సేవకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురు ఉద్యోగులకు అవార్డులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మంగళవారం అందజేశారు.


మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న నెల్లూరు టౌన్ - 1 డీఈఈ శ్రీధర్


కమర్షియల్ విభాగ డీఈఈ సురేష్‌బాబు


ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి


విజిలెన్స్ విభాగ ఎస్సై పుల్లారెడ్డి


గీతావాణి, ఎస్ఏ, డీఈఓ కార్యాలయం


సీఎంఓ సుధీర్‌బాబు


వేణుగోపాల్, దేవదాయ శాఖ


రవీంద్రరెడ్డి, దేవదాయ శాఖ


మాల్యాద్రి, ఎఫ్ఎస్ఓ


నిహారిక, యూపీహెచ్‌సీ


ప్రసాద్, టీపీఓ


మధుబాబు, సీఐ


శ్రీనివాసులు, ఎస్ఏ, డీపీఓ ఆఫీస్

18న ఐటీ కంపెనీలు ప్రారంభం

నెల్లూరు సిటీ: నెక్స్‌జెరా స్టాఫింగ్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, స్కిల్ బ్రిడ్జి ఐటీ కంపెనీలను ఈ నెల 18న ప్రారంభించనున్నామని సీఈఓ మోహన్ ఎగ్గోనీ తెలిపారు. హరనాథపురంలో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. అమెరికాలో నెక్స్‌జెరా అనే సంస్థ తనకు ఉందని, జిల్లాకు చెందిన వ్యక్తిగా ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో నెల్లూరులో కంపెనీలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఐటీ పరంగా నెల్లూరు ఎంతో అభివృద్ధి చెందుతుందని కాంక్షించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రమ్య, మేనేజర్ తలమంచి అనుదీప్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహన్

99వసారి రక్తదానం



నెల్లూరు(బారకాసు): మద్రాస్ బస్టాండ్ సమీపంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అజయ్‌బాబు 99వసారి రక్తదానాన్ని మంగళవారం చేశారు. తన తండ్రి చంద్రగిరి నారాయణ జ్ఞాపకార్థం రక్తదానం చేశానని ఆయన చెప్పారు. రెడ్‌క్రాస్ మెడికల్ షాపు కన్వీనర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.13 కోట్లతో రోడ్డు నిర్మాణం

పొదలకూరు: గుంతలతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్న మండలంలోని మొగళ్లూరు రోడ్డుకు మోక్షం కలిగింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గ్రామస్తుల కలను సాకారం చేశారు. గ్రామం మీదుగా ఊసపల్లి, అంకుపల్లి, పులికల్లు, వెంకటాపురం, పర్వతాపురం, వావింటపర్తి ప్రజలు వెళ్తుంటారు. తారురోడ్డు చాలని స్థానికులు గత ప్రభుత్వంలో కోరారు. గ్రామస్తుల కోసం మంత్రి రూ.1.13 కోట్లతో సిమెంట్‌రోడ్డును వేయించారు. దీంతో గ్రామస్తులు ఎదుర్కొన్న సమస్యకు పరిష్కారం లభించింది.

సర్వేపల్లిలో 9 వార్డులు ఏకగ్రీవం

పొదలకూరు: పంచాయతీ వార్డుల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు మండలంలో మూడు, మనుబోలులో మూడు, ముత్తుకూరులో రెండు, వెంకటాచలంలో ఒకటి, టీపీగూడూరులో రెండు పంచాయతీ వార్డుల ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణల తర్వాత ఎన్నికల అధికారులు ఏకగ్రీవమైన వార్డులను ప్రకటించారు. పొదలకూరు మండలంలో బిరదవోలు, దుగ్గుంట, విరువూరు, ముత్తుకూరు పోలంరాజుగుంట, దువ్వూరువారిపాళెం, వెంకటాచలం మండలంలో కురిచెర్లపాడు, టీపీగూడూరు మండలంలో కోవెరపాళెం, పేడూరు, మనుబోలు మండలంలో చెర్లోపల్లి పంచాయతీ వార్డులు ఏకగ్రీవమయ్యారు. కాగా మడమనూరు, బండేపల్లి వార్డులకు ఈనెల 19న ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 11 వార్డులకు గానూ 9 ఏకగ్రీవం కావడం విశేషం. దీంతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పరుగులు

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఫలితంగా స్థానిక ఉప ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో ఏకగ్రీవాలయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేపట్టిన పనుల వల్ల ఇతర పార్టీల నుంచి పోటీ చేసేందుకు కూడా ముందుకు రాలేని పరిస్థితి నెలకొంది. స్థానిక రాజకీయాల్లో చక్రం తిప్పే పేరున్న పంచాయతీల్లో సైతం వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో సింగిల్ నామినేషన్ దాఖలు కావడం విశేషం.

ఇన్‌చార్జి ఎంఈఓగా శేషాద్రివాసు

పొదలకూరు: ఇన్‌చార్జి ఎంఈఓగా మనుబోలు ఎంఈఓ శేషాద్రివాసు మంగళవారం పొదలకూరులో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న రెగ్యులర్ ఎంఈఓ సురేఖ దీర్ఘకాలిక సెలవుపై విదేశాలకు వెళ్లడంతో శేషాద్రివాసును ఇన్‌చార్జిగా నియమించారు. కాగా రెండో ఎంఈఓ శోభనాద్రి కూడా సెలవుపై ఉన్నారు. ఆయన త్వరలో తిరిగి బాధ్యతలు తీసుకోనున్నారు.